APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 86 ఆదివారం అక్టోబర్ 01 - 2023 పేజీలు 4. వేల :4 /



# నారా లోకేష్‌కు సిఐడి నోటీసులు.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 30:

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత పది రోజుల నుండి ఢిల్లీలో ఉంటున్నాడు. ఇటీవల చంద్రబాబును వీడు అధికారులు అరెస్ట్ చేయడంతో నారా లోకేష్ యువగరం పాదయాత్రను వాయిదా వేసిన విషయం తెలిసింది చంద్రబాబు అరెస్ట్ తో నారా లోకేష్ ఢిల్లీలో లాయర్లతోమాట్లాడుతున్నారు. పలు విషయాల గురించి చర్చలు జరుపుతున్నారు. తాజాగా 41 ఏ కింద ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ 14గా ఉన్న లోకేష్ కి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు.అక్టోబర్ 4న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని నోటీసులు పంపించారు. ఎంపీ గల్లా జయదేవ్ ఇంట్లో లోకేష్ ను కలిసి నోటీసులు అందజేశారు సీఐడీ అధికారులు. నారా లోకేష్ కి నోటీసులు అందజేసేందుకు ఒకరోజు మందే ఢిల్లీకి వెళ్లి ఇవాళ నోటీసులు అందజేశారు. అంతకు ముందు 41 ఏ కింద నోటీసును వాట్సాప్ ద్వారా పంపించారు. తనకు నోటీసులు వాట్సాప్ ద్వారా అందాయని.. సీఐడీ అధికారులకు రిప్లై కూడా ఇచ్చారు నారా లోకేష్. ఒకవేళ అక్టోబర్ 4న ఏదైనా అనివార్య కారణాల రిత్యా నారా లోకేష్ హాజరుకాలేకపోతే ముందస్తుగా సమాచారం ఇవ్వాలి. మళ్లీ ఎప్పుడు విచారణ చేపట్టాలనేది నోటీసులు పంపిస్తారని అధికారులు పేర్కొంటున్నారు.

# ఆసియా క్రీడల్లో భారత్ పసిడి జోరు..

## స్క్వాష్ ఈవెంట్లోనూ స్వర్ణం



ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలో ఇవాళ మరో పసిడి పతకం చేరింది. ఇప్పటికే టెన్నిస్ మిక్స్ డ్ డబుల్స్ స్వర్ణం సాధించడంతో భారత శిబిరంలో ఉత్సాహం నెలకొని ఉండగా, తాజాగా స్క్వాష్ ఈవెంట్లోనూ స్వర్ణం లభించింది. అది కూడా పాకిస్థాన్ ను ఓడించి ఈ పతకం నెగ్గడంతో భారత బృందంలో సంతోషం రెట్టింపైంది.

పురుషుల స్క్వాష్ టీమ్ ఈవెంట్ బెస్టాఫ్ త్రీ ఫైనల్ పోటీలో భారత్ 2-1తో పాక్ ను ఓడించింది. తొలి ఫైనల్లో ఎం.మహేశ్ 8-11, 3-11, 2-11తో పాక్ ఆటగాడు నాసిర్ ఇక్బాల్ చేతిలో ఓటమిపాలయ్యాడు. అయితే, సౌరవ్ ఘోషాల్ 11-5, 11-1, 11-3తో మహ్మద్ ఆసిమ్ పై నెగ్గి భారత అవకాశాలను సజీవంగా నిలిపాడు. ఇక కీలకమైన మూడో ఫైనల్లో అభయ్ సింగ్ 11-7, 9-11, 7-11, 11-9, 12-10తో నూర్ జమాన్ పై నెగ్గి భారత్ కు స్వర్ణం అందించాడు. కాగా, హాంగ్ ఝౌ ఆసియా క్రీడల్లో ఇది భారత్ కు 10వ స్వర్ణం. ఓవరాల్ గా భారత్ పతకాల సంఖ్య 36కి పెరిగింది

# పవన్ 'వారాహి' యాత్రకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నాం. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30: జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన 'వారాహి' యాత్రకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నట్లు హిందూపురం ఎమ్మెల్యే, తెదేపా నేత నందమూరి బాలకృష్ణ వెల్లడించారు..కేసులకు తాము భయపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబును అరెస్టు చేసిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో.. ఆ పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం బాలకృష్ణ మాట్లాడారు."తప్పు చేయనప్పుడు దేవుడికి కూడా భయపడాల్సిన అవసరం లేదు. సీఎం జగన్ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారు. ఏ ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారు. ఆయనపై స్కిల్ కేసును రాజకీయ కక్షతోనే పెట్టారు" అని బాలకృష్ణ ఆరోపించారు. ఈ సమావేశంలో ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, యనమల రామకృష్ణుడు, నక్కా ఆనంద్‌బాబు, అశోక్ బాబు, బీద రవిచంద్ర,



నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు ఇవే చివరి ఎన్నికలు.

**- ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు అరెస్ట్. - కాంగ్రెస్ హాయాంలో జలయజ్ఞం ధన యజ్ఞం**

**- ఎన్ని కేసులు పెట్టినా చంద్రబాబు వెంట్రుకను కూడా పీకలేరు. - తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పనిచేస్తాయి.**

**- పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యుడు నందమూరి బాలకృష్ణ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:

రాష్ట్రంలో జగన్ రెడ్డి పరిపాలన గాడి తప్పిందని టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటి సభ్యుడు హిందుపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఆరోపించారు. రాష్ట్రంలో జగన్రెడ్డి ల్యాండ్ మాఫియాతో దోపిడికి పాల్పడుతున్నారని ఆ దోపిడి దారి మళ్లించేందుకే చంద్రబాబును ఆరెస్ట్ చేశారని వ్యాఖ్యానించారు. ప్రజలు రాష్ట్రంలో పాలనను గమనిస్తున్నారన్నారు. ప్రజల్లో విప్లవం రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు బయటకు రావాలని కోరారు. జగన్ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష తప్ప వేరే పనిలేకుండా పోయిందని ఆరోపించారు. గత నెల నంద్యాల పర్యటనకు వచ్చిన నారా చంద్రబాబు నాయుడును సీఐడి అధికారులు అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్ హాల్లోనే శనివారం టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం మీడియా సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారన్నారు. ప్రపంచంలోనే ఎవరూ అమలు చేయలేని సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఎన్నో ప్రాజెక్టులను నెలకొల్పారన్నారు. కాంగ్రెస్ హాయాంలో జలయజ్ఞం ధన యజ్ఞంగా మారిపోయిందన్నారు. ప్రస్తుతం వైసీపీ హాయాంలో పోలవరం ఊసేలేదన్నారు. రాష్ట్రానికి పర్యాటకులు వస్తే వైసీపీ ప్రభుత్వం చంపేసిన అమరావతిని చూపిస్తారా అని ప్రశ్నించారు. ఇండస్ట్రీయల్ సమావేశంలో మంత్రి సూచ వేసుకొని అమరావతిలో నిరాహార దీక్షలు చేస్తున్న వారిని పెయిడ్ ఆర్టిస్టులుగా వ్యాఖ్యానించారని ఇండస్ట్రీయల్ సమావేశానికి వచ్చిన వారు జూనియర్ ఆర్టిస్టులు కారా అని ప్రశ్నించారు. ఎంఓయులు చెప్పరని, పెట్టుబడులు ఎంత వచ్చాయో అసెంబ్లీలో ప్రవేశ పెట్టరన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తిరిగి 1982 ఘటనలను గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో యువ నిర్వీర్యమైందన్నారు. ఉపాధి లేకపోవడంతో వలసలు వెళు_న్నారన్నారు. గత ప్రభుత్వం యువత కోసం స్కిల్ డెవలప్మెంట్లు ప్రవేశ పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి కేవలం పాలసీ మేకరన్నారు. పథకాన్ని అమలు చేసేంది. కార్యదర్శులు అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. చంద్రబాబు రాష్ట్ర పర్యటన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక జగన్మోహన్రెడ్డి ట్లు సాధింపుగా అరెస్టుకు పాల్పడ్డారన్నారు. చంద్రబాబును ఆరెస్ట్ మాత్రమే చేయగలరని ఆయన వెంట్రుకను పీకలేరన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేశారని నారా లోకేష్ను అరెస్ట్ చేస్తే పార్టీ పరిస్థితి ఏమిటని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేసులకు తెలుగుదేశం పార్టీ భయపడదన్నారు. కేసులకు, జైళ్ళకు వైసీపీ భయపడుతుందన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలతో జాయింట్ యాక్షన్ కమిటి ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలోకి వెళ్తామన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ ఆరెస్ట్ పై జాతీయ స్థాయిలో పార్టీలు మద్దతుగా నిలిచాయన్నారు. పాత్రికేయుల నోళ్ళు జగన్ మూయించారన్నారు. విలేఖరులు వార్తలు రాస్తే దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇకపోతే పోలీసులకు చెవి, డివిలు లేకుండా చేశారన్నారు. అలవెన్సు కట్ చేశారన్నారు. పోలీసులకు నీ ఆఫ్ ప్రకటించిన మంత్రి బుగ్గను స్పందించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల జీతాలలో కోతలు విధించారన్నారు. రాష్ట్ర, ప్రజల్లో



మార్పు రావాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వారాహీ యాత్రకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీలో భాగంగా జనసేన పార్టీ తరపున 5మందిని, తెలుగుదేశం పార్టీ తరపున 5 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని, కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. వెవన్ వారాహి యాత్రలో టీడీపీ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు ఆలోచించుకోవాలని.... కళ్లు తెరవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం. చేస్తామని....మీరు కూడా భాగస్తులు కావాలన్నారు. వైసీపీకి కావే చివరి ఎన్నికలని...త్వరలో వైసీపీకి అంతిమయాత్ర అని... ప్రజలే బుద్ధి చెబుతారని.....వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయం.... అని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, ఫరూక్, టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు భూమా బ్రహ్మానందరెడ్డి, బిసి జనార్ధన్రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజాక్షేత్రంలో టిడిపి జనసేన కలిసి పోరాటం చేస్తాయి.

**- సర్వేల్లో వైసీపీ పోతుంది టీడీపీ వస్తుంది.- జగన్ కు పిచ్చిపట్టి కేసులు పెడుతున్నారు.**

**-జగన్ కు ఓటు భయం పట్టుకుంది.- 2న కొవ్వొత్తులతో నిరసన...**

**నారా భువనేశ్వరి నిరాహార దీక్ష -టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30 :

స్వతంత్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెం నాయుడు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను చెప్పే పరిస్థితి లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. నాలుగున్నర ఏళ్ళలో అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాజాగా సర్వేలలో వైసీపీ పోతుంది టీడీపీ వస్తుందని బయట పడిందన్నారు. దీంతో జగన్మోహన్రెడ్డికి పిచ్చి పట్టి ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. నంద్యాలలో జరిగిన టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటిలో కీలక అంశాలపై చర్చించామన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో నమోదైన కేసులతోపాటు ఏఏ కేసులు నమోదు చేశారో ఎవరిపై చేశారు ఎంత మందిపై చేశారన్నదానిపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ఇక నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీలతో యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పోరాటానికి సిద్ధమవుతున్నారు. చంద్రబాబు అరెస్టు...అక్రమ కేసులపై తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన పొలిటికల్ యాక్షన్ కమిటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. శనివారం పట్టణం లోని ఆర్కే ఫంక్షన్ హాల్లో పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కలిసి నాలుగు రోజుల పాటు వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నట్లు చెప్పారు. 1వ తేదీ నుంచి ఈ నిరసనల్లో భాగంగా మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీ నేత పవన్ కల్యాణ్ పర్యటనకు వెళ్తున్నారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, శ్రేణులు ఆయనకు సంపూర్ణంగా మద్దతు, సహకారం ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రం, దేశంలో చంద్రబాబు అరెస్టు అందించిన ప్రతి ఒక్కరూ అక్టోబర్ గాంధీ జయంతి 2వ తేదీ కొవ్వొద్దులతో రాష్ట్ర 7గంటల నుంచి 5నిమిషాల పాటు విద్యుత్ బల్బులు ఆప్షేసి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అలాగే చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ విజయవాడలో నిరాహారదీక్ష చేపడుతున్నట్లు చెప్పారు. తెలుగుదేశం, జనసేన పార్టీ రెండు పార్టీలలోని కొంతమందిని తీసుకుని జాయించ్ యాక్షన్ కమిటీ ఏర్పడి గ్రామ, మండల స్థాయిలో పోరాటాలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు నీటి ప్రాజెక్టులపై అంగళ్లుకు వెళ్లేటప్పుడు మాపైనే రాళ్లు విసిరి, కార్యకర్తలపై కేసులు పెట్టారన్నారు. రెండు నెలలుగా టిడిపి కార్యకర్తలు జైళ్లలో ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపడటానికి అన్ని రాజకీయ పార్టీలతో కలుపుకొని ముందుకు వెళుతున్నామన్నారు

# సజ్జల రామకృష్ణారెడ్డి తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

## - లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. - వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

## - సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:
ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, వైకాపా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హెచ్చరించారు. నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బాధ్యతాయుత ప్రతిపక్ష పార్టీగా కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తుందని, ప్రజల కోసం నిరంతరం ఉద్యమిస్తుందని అటువంటి పార్టీపై సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూనిస్టులు టిడిపికి అమ్ముడుపోయారని అనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. కమ్యూనిస్టులను కొనగలిగే సత్తా ఈ భూమి మీద ఎవరికి లేదన్నారు. వైకాపాకు అనుకూలంగా మాట్లాడితే ఒక రకంగా, వ్యతిరేకంగా మాట్లాడితే మరో రకంగా పెడార్థాలు తీయడం సజ్జలకే చెల్లిందన్నారు. ప్రజావేదిక కూల్చినప్పుడు తాము తప్పు పట్టామని, ఇసుకను ఇష్టారాజ్యాంగ అమ్ముకున్నారని, జగన్ పాత్ర ఇందులో ఉందని అందుకే ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు. మద్యపానం నిషేధిస్తామని చెప్పి మద్యం మాఫియాతో కోట్లు గడుస్తున్నారని ఆరోపించారు. నంద్యాలలో తెల్లవారుజామున అడ్డగోలుగా ఒక బందిపోటునో, టెర్రరిస్టునో అరెస్ట్ చేస్తున్నట్లు చంద్రబాబును అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం జగన్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. స్కిల్స్ స్కాం, ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్ జరిగి ఉంటే నాలుగున్నర సంవత్సరాల పాటు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. 25 ఎంపీ సీట్లు ఇస్తే జగన్ ప్రత్యేక హోదా తెస్తానని చెప్పారని ప్రస్తుతం ఎందుకు తెలేదని ప్రశ్నించారు. కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన అన్నిటికీ చేయెుచ్చుతూ జై కొడుతున్న జగన్ కేంద్రం నుండి ఎంత లబ్ధి పొందాడని ప్రశ్నించారు. అంగన్ వాడీలు విజయవాడలో ర్యాలీ పెడితే ఎక్కడికక్కడ అరెస్టు చేశారని, అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా అనుమతి రద్దుచేసి ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. ఆటో వాళ్లకు 10,000 ఇచ్చి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని, 300 యూనిట్ల విద్యుత్ దాటితే సంక్షేమ పథకాలు రద్దవుతున్నాయని పేర్కొన్నారు. మోడీ చెప్పినప్పుడల్లా తమ ఎంపీలు చెయ్యి ఎత్తెందుకు ఎంత ప్యాకేజీ తీసుకున్నారో



తెలపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కలిసి వచ్చే పార్టీలతో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు,సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి భాస్కర్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాలాకాడమీలో గ్రాండ్ పేరెంట్స్ డే సంబరాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:
గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ క్యాంపస్ నందు పిల్లల పెద్దల ఆత్మీయ సమ్మేళనం ఎంతో అద్భుతంగా జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థుల తాతయ్య,నానమ్మలు,అమ్మమ్మలు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు తమ పెద్దవారిని సన్మానించి పాదాభివందనం చేయడం పిల్లలు తమ తాతయ్య,అమ్మమ్మల ను అందంగా ముస్తాబు చేయడం,పెద్దలు తమ అనుభవాలను పంచుకోవడం వంటి కార్యక్రమాలు ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుక పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత మేడం గారు మాట్లాడుతూ "ఇల్లు ఆనందాల హరివిల్లు" అనేది అక్షరసత్యం భారతదేశం లో"కుటుంబ వ్యవస్థ" అతి ముఖ్యమైన కీలక పాత్ర వహిస్తుంది.అలాంటి వ్యవస్థ లో ఉమ్మడి కుటుంబం అతి ముఖ్యమైనది తాతయ్య,నానమ్మ,అమ్మ,నాన్న,పిన్ని,బాబాయి,వారి పిల్లలు ఇలా అందరూ కలిసి ఉండేదే ఉమ్మడి కుటుంబం ఇంట్లోని పెద్దల అనుభవాలే మనకు జీవిత పాఠాలు వారు ఇచ్చే సలహాలు ,సూచనలు మనం కోరుకున్న గమ్యాన్ని సూచించగల దిక్సూచి లాంటివి "అసలు కంటే వడ్డీయే ముద్దు " కదా అంటే పెద్దవాళ్ళకు తమ పిల్లల కంటే మనవళ్లతోనే ఎక్కువ అనుబంధం ఉంటుంది .తాత – మనుమల ప్రేమ,వారి ముచ్చట్లు ,సరదాలు, తమాషాలు పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని ,బలాన్ని పెంచుతాయి. ప్రతి కుటుంబంలో ఎదురయ్యే ఆర్థిక ,మానసిక ,శారీరక సమస్యలు ఎదురైనప్పుడు వారు అందించే సలహాలు ఎంతో



ఉపయోగపడతాయి.పెద్దలు,పిల్లలకు చెప్పే కథలు ,నీతులు, పద్ధతులు నైతిక విలువలు పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయి. అలాంటి పెద్దల ఆశీస్సులు మనందరికీ శ్రీ రామరక్ష " అంటూ పెద్దల గురించి విలువలతో కూడిన విషయాలను తెలియజేశారు. యాజమాన్యం వారు వచ్చిన గ్రాండ్ పేరెంట్స్ కు ఘనంగా సన్మానించారు




# మహానందిలో రాష్టస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 30:.
"మహానందిలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించిన ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి".మహానంది క్షేత్రంలో సెప్టెంబర్ 30 శనివారం నుండి జరగనున్న ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలను నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మరియు ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం వైస్సార్సీపీ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి పాల్గొని బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల నుండి బాలురుల %ూ% బాలికల జట్లు పోటీలలో తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో మహానంది మండల వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

## - 18 వ రోజు దీక్షల్లో పాల్గొన్న కానాల గ్రామ నాయకులు, కార్యకర్తలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 18 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 18వ రోజు శనివారం కానాల గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.18 వ రోజు రిలే నిరాహారదీక్ష కార్యక్రమనికి సంగిభావం తెలిపిన స్టేట్ మహిళ వైస్ ప్రెసిడెంట్ జస్సీ యాదవ్, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, కర్నూల్ పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు షైక్ ముంతాజ్. దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో గ్రామలల్లో నివసించే ప్రజలకి ఎన్నో రకాల మేలు జరిగిందని, రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని, చంద్రబాబు అరెస్టుకు జగన్, వైకాపా నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అనంతరం దీక్షలో కూర్చున్నవారికి నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.18 వ రోజు ధీక్షలో కూర్చున్న నంద్యాల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేంద్ర రెడ్డి,నంద్యాల మండల తెలుగుయువత అధ్యక్షుడు జగదీష్, పిడతాల విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రవి, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీ రంగం, శ్రీనివాసరెడ్డి, శ్రీను, కరీం, అజీమ్, మహబూబ్బషా, మెహతాబ్, సుధాకర్, ఎక్బల్, షరీఫ్, బోధనం నన్నీ, బోధనం మమ్మద్, వంటల మమ్మద్, నాగేంద్ర,శేఖర్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,ఆకుల దస్తగిరి,పితారి



కుళాయి,చిన్న కుళాయి,అశోక్, మధు బోయ, బాలు,గుత్తి బాబు, లింగారెడ్డి, అబ్జాల్, చిన్న ఇమ్రాన్, పెద్ద ఇమ్రాన్, ఉస్మాన్, అన్వర్, ఉస్మాన్, రామమోహన రెడ్డి, హుసైన్, సాహినూర్, లతీఫ్, మాదార్వాలి, అబ్దుల్లా, రసూల్, అల్లాబకష్, సమీర్, గజ్జల హుసైన్. తదితరులు పాల్గొన్నారు. ధీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల పట్టణ మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంగిభావం తెలపడం జరిగింది.



# మహానందీశ్వరుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 30:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్ దంపతులు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి,



చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.పూజల అనంతరం ఆలయ ఈవో శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి, నంద్యాల తాలూకా రూరల్ సీఐ రవీంద్ర, మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ వయసులో చంద్రబాబును అరెస్టు చేయడం దురదృష్టకరం.

ఆంధ్ర ప్రగతి సిద్దిపేట సెప్టెంబర్ 30:
చంద్రబాబు అరెస్టుపై మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ వయసులో చంద్రబాబును అరెస్టు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఈ వయసులో ఆయనను ఇలా చేయడం మంచిది కాదన్నారు. కేసీఆర్? 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదని ప్రతి పక్షాలు అనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్? పాలనలో ఏనాడు రైతుల గురించి ఆలోచించలేదని ఆరోపించారు. సిద్దిపేట జిల్లాలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



# వైస్ చైర్మన్ వాఖ్యలు సరైనవి కావు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30: నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ వాఖ్యలు సరైనవి కావని నంద్యాల పట్టణంలోని వార్డు ఎన్నికల్లు ప్రజాస్వామ్య పద్ధతిలోనే జరిగాయని అందులోనే అందరు గెలుపొందారు కాని ఆనాడు వైసిపికి అవసరం కోసమే పదహారు మందిని మద్దతు అడిగి తీసుకున్నారు వాపును చూసి బలం అనుకుంటు పదహారు మందిని మేము సంతలో కొన్నామంటున్నారు కొనేటప్పుడు లేని సిగ్గు కొన్నాక మాట్లాడాసిన అవసరం ఏముందని మతి భ్రమించి మాట్లాడిన వైస్ చైర్మన్ వాఖ్యలు సరైనవి కావని వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రథం అంటూ చెప్పుకోస్తున్న వైస్ చైర్మన్ వార్డులలో ఏమి వెలగ బెట్టింది లేదన్నారు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులు వున్న పట్టించుకోరు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు వున్న సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్న పట్టించుకోని ప్రతినిధులు ఇలాంటి వాటిపై సమావేశాలలో సమస్యలు లేవనేత్తకూండా జబ్బలు చరుచుకోవడం హాస్పసందంగా వుందని వారు ఎద్దేవా చేశారు తెలికపాటి వర్షాలకే నంద్యాల లోని వార్డులు మురికి కూపాలుగా మారతున్న మాకెందుకు అన్నట్టు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తూన్నారు వార్డుల్లో వున్న సచివాలయాలకు వేలకు వేలు రూపాయలు బాడుగలు కడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు ప్రభుత్వం ఎత్తువేసి స్కూల్ ఖాళీగా వున్నా మున్సిపల్ దుకాణ సముదాయాలలో ఇలాంటి సచివాలయాలను పెట్టి ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడలేరా యన్టిఆర్ కాంప్లెక్సు చిన్నాసుపత్రి దగ్గర ఉన్న కాంప్లెక్సు బైటిపేట చేపల మార్కెట్ ఆర్టిసి బస్టాండ్ దగ్గర ఉన్న కాంప్లెక్సు ఖాళీగా ఉన్న సముదాయాలు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుంటే ఇలాంటివి కనబడడం లేదా అధికార పార్టీ నాయకుల ధన దాహానికి అహంకారాలకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల వేలం పాటలకు ప్రజలు దూరమౌతున్నారు తప్ప వ్యాపారులు పాడుకోలేక కాదన్నారు వున్న షాపింగ్ కాంప్లెక్సు లలో సరైన సౌకర్యాలు వున్నాయా వుంటే వచ్చి చూపాలని వారు బహిరంగంగానే ప్రశ్నించారు. నంద్యాల అభివృద్ధికి ఆటంకులు ప్రజాప్రతినిధులే నని వారు ఆరోపించారు. వేలంలలో కానీ మేము చెప్పిన వారికే ఇవ్వాలి ఫించన్ల దగ్గర నుండి ఇప్పుడు ఇచ్చే వాహనమిత్ర వరకు సరైన లబ్దిదారులకు



ఇచ్చివుంటే చుపాలన్నారు అద్దంలో చందమామను చూపినట్లు టిడ్కో గృహాలను చూపుతున్నారు తప్ప లబ్దిదారులకు ఇచ్చిందేదన్నారు. సభామర్యాదలు తెలియని వారిని ప్రజాప్రతినిధులగా ఎన్నుకున్నందుకు ఈరోజు నిజంగా ప్రజలు సిగ్గు పడుతున్నా రన్నారు. ఇకనైనా కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలు పరిష్కారించేలా మాట్లాడితే ప్రజలు సంతోషిస్తారని వారు హితవు పలికారు.

# గిరిజనులపై వాహనంతో దాడి చేసిన అధికారులను వెంటనే విధుల నుండి తొలగించాలి.

-మృతికి కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి.

-గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.

-ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30: నంద్యాల జిల్లా ఎక్సైజ్ పోలీస్ లా దాడుల్లో ఆలే బాధ తాండ లో జరిగిన సంఘటన యావత్ గిరిజనుల.కు భయభ్రాంతులకు గురి చేస్తా ఉంది తండాలో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది నాటు సారా తయారు చేస్తున్న వారిని పట్టుకొని శిక్షించాలన్న ఉద్దేశంతో శుక్రవారం తెల్లవారుజామున ఎక్సైజ్ సిబ్బంది కి ఎవరు దొరకక. ఇద్దరు మిత్రులు కలిసి.తమ పొలం పనులకు వెళ్తుండగా ఎక్కడికి వెళ్తున్నారు అని కూడా అడగకుండా గిరిజనులపై పోలీస్ వాహనంతో వెనకాల నుండి దాడి చేయడం చాలా బాధాకర విషయమని నిజంగా వాళ్లు సారా వ్యాపారం చేస్తా ఉంటే వారిని పట్టుకొని చట్టానికి అప్పగించవలసిన వారే చంపేయాలని ఆలోచనతో పోలీస్ వాహనంతో వారిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి వారి పట్ల పోలీస్ శాఖ పై ఉన్న నమ్మకం కూడా ప్రజలకు పోతుందని ఆయన తన ఆవేదనలో వ్యక్తం చేశారు సంఘటనలో భారీగా గాయపడిన ఎన్ బాలునాయక్ అనే వ్యక్తి మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలి వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి వారిని వీధుల నుండి తొలగించాలి ఆ కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని కేటాయించాలని అలాగే 50 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అదేవిధంగా మరొక వ్యక్తి గాయపడి ఇబ్బందులకు గురవుతున్నాడని వారిని కూడా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలనిఇలాంటి సంఘటనలు పునరాత్వం కాకుండా ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాలనాయక్ కోరారు

# ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల నందు ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబరు 30: నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ లో గల ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల నందు సెప్టెంబర్ 30 శనివారం నాడు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో వివిధ విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థములను ప్రదర్శనగా ప్రదర్శించారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్నారులు ప్రదర్శనకు ఉంచిన ఆహార పదార్థాలను ఆసక్తిగా తిలకిస్తూ అడిగిమరీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల పిల్లలలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని,



సహజసిద్ధమైన ఆహార పదార్థములు తినడం వల్ల విటమిన్స్ ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయని ఆరోగ్యానికి మంచిదని అన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలతో కూడిన ఆహార పదార్థములు ఎంతో ఆరోగ్యకరమైనవిని అన్నారు. అంతేకాకుండా నీటి కాలంలో పిల్లలు జంక్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఇంట్లోనే మిల్లెట్స్ తో తయారు చేసిన ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అదేవిధంగా



ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు శిక్షణ పొంది ఎంతో నైపుణ్యంతో ఉంటారని, ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలో కూడా నిర్వహించడానికి పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జే మురళీనాథ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఏవో బాబి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శౌర్య జాగరణ యాత్ర.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30: విశ్వ హిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 14 వరకు జరిగే శౌర్య జాగరణ యాత్రను నంద్యాల జిల్లాలో అహోబిలం పుణ్యక్షేత్రం నుంచి ప్రారంభించడం జరిగిందని బజరంగ దళ్ రాష్ట్ర కో- కన్వీనర్ పోలేపల్లి సందీప్ అన్నారు.జిల్లా కార్యదర్శి కాల్వ శేష సాయి మాట్లాడుతూ యువతలో దేశభక్తి , ధర్మనిష్ట పెంపొందించి హిందూ సమాజ సంఘటనలో ముందు ఉండేలా ప్రేరణ కలిగించడానికి జిల్లా వ్యాప్తంగా శౌర్య జాగరణ యాత్ర చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ కమ్మయ్య , జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి ,జిల్లా సహ కార్యదర్శి కిషోర్ , రామకృష్ణ , నగర కన్వీనర్ రాహుల్ సాయి , సత్యనారాయణ, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశు సంపద ఉత్పత్తులను గణనీయంగా పెంచండి.

**-జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 30: పశుసంపద ఉత్పత్తులను గణనీయంగా పెంచి పాడి రైతులందరూ వ్యాపారవేత్తలుగా రాణించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ - ఔత్సాహిక రైతులు, నిరుద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఎఎబి చైర్మన్ వి.భరత్ కుమార్ రెడ్డి, ఏపీ షీప్ ఫెడ్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.రవీంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో పశుసంవర్ధక శాఖ ద్వారా గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల పెంపకం ఇతర పశుసంపద పెంపుదలలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించి పాడి రైతులందరూ పాడి ఉత్పత్తులను గణనీయంగా పెంచుకోవాలన్నారు. మాంసకృతుల వినియోగం వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని రైతులను సూచించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా వ్యవసాయేతర పంట ఉత్పత్తులపై మొగ్గు చూపి పాడి, పశు సంపద రంగంలో రాణించాలన్నారు. ఇందుకు అవసరమైన సూచనలు, సలహాలను పశుసంవర్ధక శాఖ అధికారుల నుండి తీసుకోవాలన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ అవగాహన సదస్సులో పశుసంపద పెంపకంలోని అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పొంది వ్యవసాయేతర రంగంలో కూడా నంద్యాల జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.




ఏపీ షీప్ ఫెడ్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు మేకల పెంపకం దారులు ఏ విధంగా లబ్ధి పొందాలో క్షుణ్ణంగా అవగాహన కల్పించడంతోపాటు అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకొచ్చి పాలు, గుడ్లు మాంస ఉత్పత్తులను పెంచి వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు ఏ విధంగా కల్పించాలి తదితర అంశాలపై వివరించారు.

# దీర్ఘకాలిక రోగులకు ఆరోగ్యశ్రీ అమలయ్యేలా చికిత్సలు అందించండి.

**-జగనన్న లేఔట్లలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయండి. -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు, సెప్టెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో గుర్తించిన దీర్ఘకాలిక రోగులకు ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను సూచించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వైద్య శిబిరాలకు వచ్చిన పేషెంట్ లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓపికతో పరీక్షించి చికిత్సలు అందించాలన్నారు. వైద్య శిబిరంలో నిర్వహించే బీపీ, షుగర్, కఫమ్ తదితర పరీక్షలను రెండు పర్యాయాలు చేయడాన్ని గమనించిన కలెక్టర్ ఒకేసారి పకడ్బందీగా చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్య శిబిరంలో గుర్తించిన దీర్ఘకాలిక రోగులకు ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించేందుకు రెఫర్ చేయడంతో పాటు సంబంధిత వైద్యాధికారులు ఫాలోప్ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డా.వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద అందిస్తున్న పౌష్టికాహారం, టేక్ హొమ్ రేషన్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జగనన్న లేఔట్ కాలనీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ పూర్తయిన ప్రతి ఇంటికి వైట్ వాష్ చేయించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న అంతర్గత రోడ్లు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ తదితర మౌలిక సదుపాయాలన్నింటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న లేఔట్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో చేపట్టిన ఆర్చీల నిర్మాణంతో పాటు పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి కావాలని హౌసింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గ స్పెషల్ అధికారి రఘురాం శర్మ, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, స్టేట్ నోడల్ అధికారి రామనాధం తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు



# రోగాలకు నిలయం

# కొత్తపల్లి ఇందిరమ్మ దళిత కాలనీ.

**-జగనన్నకు చెబుదాం ఫిర్యాదు కు అంతా సవ్యంగా ఉందని సమాచారం ఇచ్చిన పంచాయతీ అధికారులు.**

**-ఫిర్యాదు దారుడ్ని సమస్య పరిష్కారం అయిందని సంతకం పెట్టాలని అధికారులు ఒత్తిడి.**



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు/ కొత్తపల్లి సెప్టెంబర్ 30:
కొత్తపల్లి మండల కేంద్రం లో ఇందిరమ్మ కాలనీగా పిలువబడే దళిత కాలనీకి వర్షాకాలం వచ్చిందంటే రోగాలమయంతో కాలనీ లోని చిన్నపిల్లలు మొదలుకొని వయోవృద్ధులు వరకు టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ. జ్వరాలతో పాటు ,చర్మ సంబంధ వ్యాధులు తో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దినసరి కూలీ మీద వచ్చే ఆదాయం మొత్తం ఆసుపత్రుల లో వైద్య పరీక్షలకు,మందులకు సరిపోతుందని , ఈ సమస్యలు తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ,మరొక వైపు వర్షాలకు వచ్చే వరద నీటికి ఇండ్లలో కి పాములు, తేళ్ళు,విషపు కీటకాలు సంచారంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రాణ భయంతో నిద్ర లేని రాత్రులు గడుపుతూ మరొక వైపు అనారోగ్య సమస్యల వలన దినసరి కూలి పనులు చేసుకొన లేక ఆర్థికంగా అప్పులు చేసుకోవాల్సిన పరిస్తితి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు.
ఈ సమస్యలు అన్నిటికీ ప్రధాన కారణం రహదారులు,వీధి మురుగు కాల్వలు,పంచాయతీ నిధులతో మరమ్మత్తులు సక్రమంగా చేయకపోవడమే ప్రధాన కారణం అని కాలనీ వాసులు తెలుపుతున్నారు.
కొత్తపల్లి మండల కేంద్రంలో ఉన్న కోడిమాంసం అమ్మే వ్యాపార కూడళ్లు వారు వేసే వ్యర్థపదార్థాలు తోపాటు,మలమూత్రాములు రహదారి వెంట విస ర్జనము చెయ్యడం లాంటి అపరి సుద్దములతో కూడిన వర్షాధార జలములు రహదారులు వెంట నదీ ప్రవాహము మాదిరిగా పారు తుండటంతో అదే నీరు గృహములు ముందు, రహదారుల వెంట కలుషిత నీరు ప్రవాహం వలన దళిత కాలనీ లో షుమారు 250 గృహములు కలిగిన కుటుంబాలు రోగాలు భారీన పడుతున్నప్పటికీ అధికారులు లో చలనం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ సమస్య పరిష్కరించాలని అనేకసార్లు ఉన్నత అధికారులకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించక పోవడంతో జగనన్నకు చెపు దాం.కు ఫిర్యాదు చేసినప్పటికీ తిరిగి ఫిర్యాదు దారుడు తప్పుడు సమాచారం ఇచ్చాడని, అధికారులు



సమస్యలు ఏమి లేవని రహదారులు,మురుగు కాల్వలు ప్రొక్లైను ద్వారా సమస్యను పరిష్కరించడం జరిగిందని ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి సమస్య పరిష్కారం అయినదని,ఫిర్యాదు దా రుడ్ని,ఒప్పుకొని సంతకం పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని భాదితులు తెలిపారు.
ఈ సమస్యను పంచాయతీ అధికారులు శాశ్వతంగా పరిష్కరించాలని దళిత కాలనీ వాసులు కోరుతున్నారు.



**-వారం రోజులుగా యూరియా దొరకని వైనం.**

**- ప్రైవేట్ షాపులలో 50 నుండి 100 రూపాయలు అదనంగా తీసుకుంటున్న వైనం.**

**-చోద్యం చూస్తున్న మండల జిల్లా వ్యవసాయ అధికారులు.**

# యూరియా కోసం

# అన్నదాతల ఎదురుచూపులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 30:
దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నకు ఎప్పుడు కష్టాలేనా విత్ వేసిన రోజు నుండి పంట కోసే సమయం వరకు కష్టాలు తప్పడం లేదని మండల అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రైతుల కోసం ఎంతో సంక్షేమం అందజేస్తూ ఉంటే జిల్లా వ్యవసాయ అధికారులు మండల వ్యవసాయ అధికారులు అంతులేని నిర్లక్ష్యంతో అన్నదాతలకు అష్ట కష్టాలు తప్పడం లేదు. రైతులకు కావలసిన ఎరువులు పురుగు మందుల కోసం గ్రామపంచాయతీలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్న అది మాకు ఏమీ పట్టవున్నట్టుగా వ్యవసాయశాఖ అధికారులు వ్యవహరించడంపై అన్నదాతలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగాయూరియా కోసంరైతు భరోసా కేంద్రాల చుట్టూ రైతులు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. రైతు భరోసా కేంద్రాలకు యూరియా అందజేయాల్సిన జిల్లా మండల వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో అన్నదాతలకు పాట్లు తప్పడం లేదు. యూరియా కొందామని ప్రైవేట్ షాపులకు వెళితే 50 నుండి వంద రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని అంతేకాకుండా యూరియా కావాలంటే అమోనియా ఎరువులు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ షాపులు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ అధికారులే ప్రైవేట్ షాపుల యజమానులకు వత్తాసు పలుకుతున్నారా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి బండి ఆత్మకూరు మండలానికి యూరియా వచ్చేటట్లు చూడాలని మండల రైతులు కోరుతున్నారు.




# రజక సంఘం ఆధ్వర్యంలో గణనాధుని నిమర్జనం



ఆందోల్
రజక సంఘం ఆధ్వర్యంలో 13 రోజుల తర్వాత గణనాథుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన రజక సంఘం ఆడపడుచులు అన్నదమ్ములు అక్క చెల్లెలు చిన్నలు పెద్దలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఆ విఘ్నేశ్వరుని యొక్క కృప ప్రతి కుటుంబం పైన ఉండాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. గణపతి నిమర్జనానికి వచ్చి వారితో పాటు పాల్గొనడం జరిగింది రజక సంఘం ఆడపడుచులకు అన్నదమ్ముల అక్కచెల్లెళ్లకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఇలాంటివి మరెన్నో కార్యక్రమంలో ముందు ఉంటానని వారికి చెప్పి ధన్యవాదాలు తెలియజేశారు.

# గిరిజన నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




(కంగ్టి ప్రతినిధి సెప్టెంబర్ 30) సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గం, మండల కేంద్రమైన, కంగ్టి లో గిరిజన నాయకులకు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, జన్వాడ సంగప్ప అన్నారు, శనివారం, ఆయన మీడియాతో మాట్లాడారు, చలో కామారెడ్డి, ఏక్త ర్యాలీ పేరిట నియోజకవర్గం లోని కంగ్టి మండలం సర్దార్ తాండ, ఎడ్ల రగడ తాండ, రాజారం తాండ నుంచి పెద్ద ఎత్తున వెళుతున్న సంఖ్యలో గిరిజన నాయకుల అరెస్టుపై ఖండించారు. వీరికి ఎస్టిలో జారీ చేస్తామని సీఎం కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు.

# జ్యోతినగర్'లో స్వచ్ఛత శ్రమదాన్ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



బొల్లారం)
ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోనీ జ్యోతినగర్'లో స్వచ్ఛత శ్రమదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సీతామహాలక్ష్మి , శ్రీమన్నారాయణ శేఖర్ ), విజయ , మాధవ్ రావు రాజేశ్వరి , వెంకటేష్, సింహాచలం , రాము, జైరాం సాయి , ప్రసాద్ మున్నా కాలనీవాసులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల్లో పాల్గొన్న యువ నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి



బొల్లారం) మున్సిపాలిటీ లో శనివారం వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జ్యోతి నగర్ మరియు వెంకటరెడ్డి నగర్ లో వినాయకుడి మండపాల వద్ద హోమం మరియు భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో బి.ఆర్.ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్న అనంతరం అన్నదానం ప్రారంభించారు. పలు కాలనీ నుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. వేల మంది హాజరై ప్రసాదాన్ని స్వికరించారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మీ మాధవ్ రావు, శేఖర్ , వెంకటేష్ , గణేష్ , జైరాం గల్ ఢిల్లీ సాయి , భక్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘూట్ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ జడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి.



బొల్లారం)
బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న బతుకమ్మ ఘాట్ పనులను మాజీ జడ్పీటీసి సభ్యులు కొలన్ బాల్ రెడ్డి నాయకులు జైపాల్ రెడ్డి మరియు కౌన్సిలర్ సాయికిరణ్ రెడ్డి తోకలసి పరిశీలించారు ఈకార్యక్రమంలో ప్రకాశ్ రెడ్డి సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.